కమిషనర్ ప్రియాంకకు శుభాకాంక్షలు

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ ప్రియాంకను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జీహెచ్ఎంసీ చీఫ్ పీఆర్వోవో మొహమ్మద్ ముర్తుజా
–సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ)

అభివృద్ధి పనుల్లో అవినీతి

- బీజేపీ నేతల ఆందోళన
- కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించిన బీజేపీ నేతలు

సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ) : జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట బీజేపీ కార్పొరేటర్లు, నేతలు సోమవారం ఆందోళన చేపట్టారు. గ్రేటర్‌లో 30 శాతం స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని, బర్త్, అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు, నాలా అభివృద్ధి పనుల్లో అవినీతి తదితర సమస్యలను పేర్కొంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌ను కలిసేందుకు బీజేపీ నేతలు యత్నించారు. పోలీసులు అడ్డుకుని 15 మందిని లోపలికి పంపిస్తామని చెప్పగా. వినకుండా అందరిని అనుమతించాలని ధర్నా చేశారు. గేట్స్ క్లోజ్ చేయడంతో గేట్లు ఎక్కి ఆందోళన చేసి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం కొందరు బీజేపీ నేతలు కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్ట్రీట్ లైట్ల సమస్య, ఇతర ప్రజా సమస్యలు 15 రోజుల్లోగా తీర్చాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నేతలు చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావు, కార్పొరేటర్ శ్రవణ్ హెచ్చరించారు.

గీత దాటితే..వాత తప్పదు

ట్రాఫిక్‌రూల్స్ బ్రేక్ చేస్తే...కెమెరాకు చిక్కాల్సిందే

- సిటీలో యాక్టివ్‌గా 284 కెమెరాలు
- రోజుకు సగటున 15,438 ట్రాఫిక్ చలాన్లు
- 2 వేల చలాన్లు కెమెరాలు వేసినవే..
- గతేడాది రూ.46.61లక్షల వసూలు

సిటీబ్యూరో, జూన్ 16(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీలో కార్లు, బైక్‌లపై వెళ్తూ సిగ్నల్ జంప్ చేస్తున్నారా.. హెల్మెట్ పెట్టుకోకుండా ఓవర్ స్పీడ్ మెయింటేన్ చేస్తున్నారా.. ఇలా ఎలాంటి ట్రాఫిక్‌రూల్స్ బ్రేక్ చేసినా కెమెరాలు చూస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకున్నా కెమెరాల నుంచి తప్పించుకోలేరనే విషయం ట్రాఫిక్ చలాన్లను చూస్తే తెలుస్తుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2024లో ప్రతిరోజు సుమారుగా 15,438 ట్రాఫిక్ చలాన్లు వేసినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు. సామాజిక కార్యకర్త, ఆర్టీఐ యాక్టివిస్ట్ లోకేంద్రసింగ్ ట్రాఫిక్ చలాన్లపై అడిగిన సమాచారానికి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు నగరంలో రోజుకు ఈ చలాన్లు వివిధ మార్గాల్లో వేసినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా సర్వేలెన్స్ సిస్టమ్‌తో పాటు కెమెరాల ద్వారా ట్రాఫిక్ చలాన్లు వేశారని అధికారులు ధ్రువీకరించారు. ఈ రోజువారి చలాన్లలో సుమారుగా 2వేల చలాన్లు ఏపీఎన్ఆర్ సిస్టమ్ ద్వారా వేసినట్లుగా వారు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టంలో భాగంగా ఆటోమెటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ (ఏఎన్‌పీఆర్)వ్యవస్థతో ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేసే వారికి చలాన్లు విధిస్తున్నారు. ఎలాంటి ట్రాఫిక్ రూల్ బ్రేక్ చేసినా ఏఎన్‌పీఆర్ కెమెరాలు వెహికల్ నంబర్ ప్లేట్‌ను స్కాన్ చేసి ఆటోమెటిక్‌గా చలాన్ జనరేట్ చేయడంతో పాటు ఆ ఫొటోలు, బండి వివరాలను కమిషనరేట్ ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్‌కు చేరవేస్తాయి.

అధిక ట్రాఫిక్ ఉండేచోట ..

సిటీలో ప్రస్తుతం 284 ఏపీఎన్ఆర్ కెమెరాలు యాక్టివ్‌గా ఉన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు హైదరాబాద్‌లోని ప్రధానంగా అధిక ట్రాఫిక్ ఉండే సెంట్రల్, ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ జోన్లలో ఉన్నాయని, అందులోనూ మేజర్ జంక్షన్లు అయిన ఎంజేమార్కెట్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, పారడైజ్ సర్కిల్‌లలో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎక్కువ ట్రాఫిక్ ఉండే వెస్ట్‌జోన్ పరిధిలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్‌లలో అధిక సంఖ్యలో ఏఎన్‌పీఆర్ కెమెరాలు ఉన్నాయని, అదేవిధంగా సౌత్‌జోన్‌లో చాంద్రాయణగుట్ట, హుస్సేనిఆలం వంటి చోట్ల తక్కువ కెమెరాలు ఉన్నట్లుగా వివరించారు.

రూ.56.34లక్షల చలాన్లు..!

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ విభాగం పరిధిలో గత సంవత్సరం రూ.56.34లక్షల చలాన్లు వేసినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో రూ. 46.61 లక్షలు వసూలు చేసినట్లు వారు పేర్కొన్నారు. సైఫాబాద్, బేగంపేట, నారాయణగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపుగా 95శాతానికి పైగా చలాన్లు వసూలు చేస్తే అంబర్‌పేట, లంగర్ హౌస్, సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేవలం 31శాతం లోపే వసూలయ్యాయని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

కథక్ నృత్య కళాకారిణి మంగళాభట్ కన్నుమూత

తెలుగు యూనివర్సిటీ, జూన్ 16. ప్రఖ్యాత కథక్ నృత్య కళాకారిణి, నాట్యగురు మంగళాభట్ (62) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 12.15 గంటలకు హైటెక్ సిటీలోని సింధు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ప్రముఖ కథక్ నాట్యగురు రాఘవరాజ్ భట్ సతీమణి మంగళాభట్! విఖ్యాత జానపద కళా బ్రహ్మ గోపాల్ రాజ్ భట్ కోడలు. ఆకృతి కథక్ కళాకేంద్రం పేరుతో 35 ఏళ్లుగా హైదరాబాద్ లో ఎందరో శిష్యులను కథక్ నాట్యంలో తీర్చిదిద్దారు. ఆమె భర్త రాఘవరాజ్ భట్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో లెక్చరర్ గా సేవలు అందిస్తున్నారు. కథక్ నృత్యంలో ఎన్నో ప్రయోగ ప్రదర్శనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కారం స్వీకరించారు.

మంగళాభట్ మహారాష్ట్ర కొల్హాపూర్ బిడ్డ! ఢిల్లీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కథక్ కేంద్రంలో రాజస్థాన్ జైపూర్ ఘరానాలో తొలుత కుందన్ లాల్ గంగాని దగ్గర, అనంతరం పండిట్ దుర్గాలాల్ దగ్గర శిక్షణ పొందారు. గంధర్వ యూనివర్సిటీలో విశారద చేశారు. ఢిల్లీలోనే పండిట్ బిర్జు మహారాజ్ దగ్గర లక్నో ఘరానా లో కథక్ నేర్చుకుంటున్న రాఘవ రాజ్ భట్ తో పరిచయం ప్రేమగా మారి వివాహం చేసుకున్నారు. దంపతులిద్దరూ వేర్వేరు ఘరానాలతో చేసే జుగల్ బందీ కథక్ విశేషంగా కళాప్రియులకు నచ్చింది! ఢిల్లీలోనే ఆమె సంగీత భారతిలో, రాఘవరాజ్ సంగీత నాటక అకాడమీలో కథక్ టీచర్లుగా ఉద్యోగాలు పొందారు. కొన్నాళ్లు అక్కడ చేశాక డిప్యూటేషన్ పై రాఘవరాజ్ హైదరాబాద్ వచ్చి ప్రభుత్వ సంగీత కళాశాలలో చేరారు. ఆమె హైదరాబాద్ వచ్చి 1990లో ఆకృతి కథక్ కేంద్రం ప్రారంభించారు.

నేడు అంత్యక్రియలు..

మంగళవారం ఉదయం 9 గంటల నుంచి బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10, మిథిలానగర్ లో గల గృహంలో కళా ప్రేమికుల సందర్శనార్థం ఉంచి, జూబ్లీహిల్స్ మహా ప్రస్థానంలో మధ్యాహ్నం ఒంటి గంటకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్ట్

పోలీసుల అదుపులో నిందితుడు

సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ): కారులో డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. కాప్రా ప్రాంతానికి చెందిన యోగేశ్ ఆర్‌కే పురానికి చెందిన అశ్విన్ నుంచి అనే వ్యక్తి వద్ద నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నాడు. సోమవారం కాప్రా, పద్మశాలి టౌన్‌షిప్ ప్రాంతంలో కారులో తిరుగుతూ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ ఎస్ఐ బాల్‌రాజు తన సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 3.20గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు 12.34కిలోల ఓజి కుష్ మత్తుపదార్థంతో పాటు కారు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేసిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

యూసుఫ్‌గూడలో....

యూసఫ్‌గూడ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న రాజేశ్‌నాయక్‌ను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ ఎస్సై జ్యోతి తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 550 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇదే కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు మోద్ సునీల్‌పై కేసు నమోదు చేసి గాలిస్తున్నారు.

పటాన్‌చెరులో...

పటాన్‌చెరులో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని ఎస్‌టీఎఫ్ బృందం అరెస్టు చేసింది. నిందితుల వద్ద నుంచి 1.15కిలోల గంజాయి, రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన చీటుకుల సాయి కిరణ్ , మహేశ్ స్థానికంగా గంజాయి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుల నివాసాలపై దాడులు జరిపి, వారిని అరెస్టు చేశారు.

గౌలిదొడ్డి కళాశాలను కొనసాగించాలి

సొసైటీ ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

హైదరాబాద్, జూన్16 (నమస్తే తెలంగాణ): గౌలిదొడ్డి సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) కళాశాలను యథావిధిగా కొనసాగించాలని, మెరిట్ ప్రాతిపదికన విద్యార్థుల తరలింపును తక్షణమే నిలిపేయాలని కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి అనాలోచిత నిర్ణయాలతో సీవోఈల్లోని విద్యార్థుల భవిష్యత్ నాశమయ్యే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మాసబ్‌ట్యాంక్‌లోని డీఎస్ఎస్ సంక్షేమ భవన్‌లో సొసైటీ ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సీవోఈ కళాశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రీమియర్ సీవోఈ కళాశాలలో అందజేసే నీట్, జేఈఈ శిక్షణకు రాష్ట్రవ్యాప్తంగా రెండు దశల్లో ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించి, అందులో మెరిట్ సాధించిన విద్యార్థులకే అడ్మిషన్ కల్పించారని వివరించారు. కానీ ఈ ఏడాది సొసైటీ సెక్రటరీ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎంపీసీని ఒక దగ్గర, బైపీసీని ఒక దగ్గర వేర్వేరుగా ఏర్పాటు చేశారని తెలిపారు. అదిగాక రాష్ట్రవ్యాప్తంగా మెరిట్ ద్వారా వచ్చిన విద్యార్థులను, ప్రస్తుతం ఇంటర్‌లో 90శాతం మెరిట్ సాధించలేదని చెబుతూ ఇప్పుడు వేరొక కళాశాలకు బదిలీ చేస్తున్నారని వాపోయారు. మార్కులు తక్కువ వచ్చాయనే నెపంతో ఇతర కళాశాలలకు విద్యార్థులను పంపి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని వివరించారు. మెరిట్ సాధించిన వారంతా నీట్, జేఈఈ ర్యాంకులను సాధిస్తారని, ఇంటర్ మెరిట్ రాని వారు ర్యాంకులు సాధించలేరనేది అవివేకమైన ఆలోచనని వివరించారు. ఈ అంశాలపై 20 రోజులుగా సీఎం, సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీఎంవోతోపాటు, అసెంబ్లీ స్పీకర్‌కు సైతం విన్నవించామని, అయినా పట్టించుకున్నవారే లేకుండా పోయారని గౌలిదొడ్డి కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఆమరణ నిరాహార దీక్షకు కొనసాగిస్తామని, ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వం, గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి వహించాలని హెచ్చరించారు.

జాబ్ ఇప్పిస్తానని.. రూ.1.11లక్షలు బురిడీ

సైబర్‌నేరగాడి వలలో నిరుద్యోగి

సిటీబ్యూరో, జూన్ 16(నమస్తే తెలంగాణ): జాబ్ ఇప్పిస్తానని నమ్మబలికి రూ.1.11లక్షలు బురిడీ కొట్టించాడు సైబర్ మోసగాడు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల నిరుద్యోగి ఉద్యోగ అవకాశాల కోసం తన స్నేహితుల్లో కొంతమందికి తన రెజ్యూమ్ పంపించాడు. అందులో ఒకరు కొన్ని పరిచయాల ద్వారా తనకు తెలియని వ్యక్తి కనిపించాడని, అతడి నంబర్‌ను వేరొక ఫ్రెండ్ పంపించాడని చెప్పి అతడి దగ్గర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. దీంతో బాధితుడు తన ఫ్రెండ్ ఇచ్చిన నంబర్‌కు ఫోన్ చేయగా అవతల వ్యక్తి తనను ఇంటెల్ లై కంపెనీ అడ్మిన్ డైరెక్టర్‌గా పరిచయం చేసుకున్నాడు. తన కంపెనీలో ఉద్యోగ అవకాశం ఉందని, జీతం సంవత్సరానికి రూ.25 నుంచి రూ.30లక్షలు ఇస్తామని చెప్పాడు. ఆ తర్వాత అతడికి గతంలో వచ్చిన జీతం చూస్తే ఈ జీతం ఇవ్వడానికి సెట్ కావడం లేదని, బాధితుడి ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ సవరిస్తే అవకాశముంటుందని చెప్పాడు. దీంతో అతడి మాటలు నమ్మిన బాధితుడు అతను చెప్పిన నంబర్లకు మొదట రూ.38వేలు తర్వాత రూ.36 వేలు, మళ్లీ రూ.37వలే పంపించమనగా బాధితుడు పంపించాడు. మొత్తం డబ్బులు పంపిన తర్వాత నేరగాడు స్పందించడం మానేశాడు. దీంతో బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని నమ్మించి మోసం చేస్తున్నారని, సోషల్ మీడియా ప్రకటనలు నమ్మి డబ్బులు చెల్లించవద్దని సైబర్ పోలీసులు సూచించారు.

మద్యం మత్తులో .. కారు నడిపిస్తూ

మరో కారును ఢీకొన్న ఘటనలో నలుగురి అరెస్ట్

బంజారాహిల్స్,జూన్ 16: మద్యం మత్తులో కారు నడిపిస్తూ యాక్సిడెంట్ చేసిన ఘటనలో నలుగురు యువకులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నం 10లోని స్పైసీ ఎవెన్యూ రెస్టారెంట్‌లో పార్సల్ తీసుకునేందుకు వెళ్లిన కార్తికేయ అనే యువకుడు ఆదివారం రాత్రి పదిన్నర ప్రాంతంలో తన కారును యూటర్న్ తీసుకుంటున్నాడు. అదే సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10 లోని జోరా పబ్‌లో పీకలదాకా మద్యం తాగిన రఘు అనే యువకుడు తన స్నేహితులు చరణ్, సాయికృష్ణతో పాటు మరో యువకుడితో కలిసి కారులో వేగంగా వచ్చి కార్తికేయ కారును ఢీకొట్టగా కారు ధ్వంసమైంది. బాధితుడి ఫిర్యాదుతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారు నడిపిస్తున్న రఘుకు బ్రీత్ అనలైజర్ పరీక్ష చేయగా మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలింది. రఘుతో పాటు కారులో ఉన్న మిగిలిన ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ కోశాధికారి నారాయణ కిడ్నాప్ రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. ఈనెల 7న వనస్థలిపురం ప్రాంతం నుంచి కొందరు దుండగులు సదరు న్యాయవాదిని అపహరించి అతి దారుణంగా హింసించిన ఘటనపై న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని నిరసిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిశోర్, ప్రధాన కార్యదర్శి రమణగౌడ్ నేతృత్వంలో సోమవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. –నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జూన్ 16 :

కొత్త ఆటోపర్మిట్లు ఇవ్వొద్దు

స్టేట్ ఆటోట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్

నేడు హైదర్‌గూడలో జేఏసీ నేతల సమావేశం

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం కొత్తగా ఆటోపర్మిట్లు ఇవ్వొద్దని తెలంగాణ స్టేట్ ఆటో ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం హైదర్‌గూడలో జేఏసీ సమావేశం కానున్నట్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్యగౌడ్ తెలిపారు. "ఇప్పటికే ఆటోలకు గిరాకీ లేదు, అవసరం లేకున్నా ప్రభుత్వం కొత్తగా ఆటోపర్మిట్లు జారీ చేయడమేంటి? ఎవరి ప్రయోజనాల కోసం ఆటో పర్మిట్లు ఇస్తున్నారు? విధివిధానాలు ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారు? ఉపాధి కోల్పోయిన ఆటోడ్రైవర్లను ఆదుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించాలి'' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆటోడ్రైవర్లకు కష్టాలు మొదలయ్యాయని, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించాలని ఏడాదిన్నరగా ఉద్యమిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం, సంక్షేమ బోర్డు ఏమయ్యాయని ప్రశ్నించారు. అసత్య హామీలతో కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందని మండిపడ్డారు. జేఏసీ సమావేశంలో టీఏవోడీఏ, బీపీటీఎంఎం, బీఎంఎస్, టీఆర్ఏకేటీయా, టీఏడీయా, ఎన్‌టీఏడీయా, టీఎస్ఏడీయా, జీహెచ్ఎస్‌వీడీయూ తదితర సంఘాల నాయకులు హాజరై, భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తారని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 928 కేసులు

సిటీబ్యూరో, జూన్ 16(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 7వ తేదీ నుంచి 13 వరకు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 928 కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో 21 నుంచి 30 ఏళ్ల గ్రూపు వారే 42శాతం ఉన్నట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కేసులో 805 టూ వీలర్స్, 44 త్రీ వీలర్స్, 79 ఫోర్ వీలర్స్ ఉన్నట్లుగా వారు తెలియజేశారు. ఈసారి తనిఖీల్లో మహిళలు కానీ మైనర్లు కానీ పట్టుబడలేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

కేపీహెచ్‌బీ కాలనీ : భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. రోడ్ నం. 5 లో కొత్తపల్లికి చెందిన చిన్నా (29) లక్ష్మీ గౌరి దంపతులు. భర్త చిన్నా తరచుగా మద్యం తాగుతూ గొడవ పడుతుండేవాడు. ఆదివారం పిల్లలకు బ్యాగులు కొనడానికి భార్యతో కలిసి ఎర్రగడ్డకు వెళ్లిన చిన్నా గొడవపడి ఇంటికి వచ్చాడు. రాత్రి 12:30 గంటలకు తాగిన మైకంలో ఇంటికి వచ్చిన అతడు భార్యతో మరోసారి గొడవపడి ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేస్తున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

జ్యోతిష్యం

★మీ ఇంట్లో ఏవైనా సమస్యలా? వెంటనే మాతాజీని కలవండి... లేదా సంప్రదించండి... 100% మీ సమస్యలు పరిష్కరింపబడతాయి... నమ్మకంతో రండి. మా సర్వీసెస్: ప్రేమవివాదాలు, భార్యాభర్తల వివాదాలు, అత్తాకోడళ్ల గొడవలు, వ్యాపార సంబంధిత గొడవలు లేక నష్టాలు, భూవివాదాలు, కోర్టుకేసులు, శత్రువులచే నష్టపోవడం లేదా ప్రయోగం చేయబడటంవల్ల బాధపడుతున్నారా? చేతబడి ప్రభావంవల్ల మీకు నష్టం కలుగుతుందా? ఇలాంటి ఎన్నో సమస్యలకు మా వద్ద పరిష్కారం దొరుకుతుంది (శాశ్వత నిర్మూలన). 9493752059, 7396481861.
NT-325342

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325347

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & వీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552.
NT-342986

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో RRR దగ్గరలో DTCPలో ప్లాట్లు ఇప్పుడు 8,000/– రూపాయలుగల గజం ప్లాట్లు కేవలం 4,000/– రూపాయలకు ఇవ్వబడును. Ph: 9177619716.
NT-343067

★ఈ ఆఫర్ మిస్ అవ్వకండి. కేవలం 5,000/- రూపాయలు గజం కిసారా మరియు బీబీనగర్ HMDA బౌండరి లిమిట్స్‌లో 100 Sq.yds. only 5 Lacks. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7995403363.
NT-343090

HMDA PLOTS

★FOXCONN ESTATES @ ఎలిమినేడు Near CVR కాలేజ్ (Aerospace SEZ) 100 Ft. రోడ్. HMDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899.
NT-350687

HOUSE FOR SALE

★168 Sq.yds G+1, W/F Indipendent House, Ananthaveni Nagar, Cricket Ground, Vanasthalipuram. Ph: 9849401891/ 9700515521 / +1 704-615-9893.
NT-343086

★House for Sale: U/C, G+2, 5000 Sft. in 200 S/Y, S/F on 30 Ft. Road No. 7 & 1200 Sft. 2BHK, Flats on 50 Ft. Road No. 5 @ Sri Ramana Colony, Karmanghat, Ph: 9052655943.
NT-342991

HOUSE FOR RENT

★3BHK East Facing Independent House with Car Parking, Commercial & Residential purpose @ Kowkoor, Nr. Yapral, Secunderabad, Alwal Municipality. Ph: 9848992587.
NT-342990

WANTED

★Wanted Security Guards to work in Twin City. Salary: 15,000/- to 17,000/- + ESI & PF, Age: up to 35 Years. Contact No. 9133377645 / 44 / 48.
NT-336395

CHANGE OF NAME

★I, ANGALAMMA, Mother of Rachuri Thirupathi, Service No. 2615711F, Rank-L/Hav, R/o. H.No. 4-116/2/7, Sri Yadadri Colony, Kismathpur (Village), Gandipet (Mandal), Ranga Reddy Dist., T.S- 500 030, declares that I have Changed My Name from ANGALAMMA to RACHURI ANJALAMMA, vide Affidavit Date: 14-06-2025.
NT-342821

★I, NAZIA TAHSEEN, R/o. H.No. 8-5-20, Mominan Bazar, Raathi Darwaza, Khammam Dist., Telangana-507 001. Changed My Name from: SYEDA NAZIA TAHSEEN to NAZIA TAHSEEN.
NT-342996

★I, SARNALA VENKATESWA RAO, S/o. Sarnala Lakshmayya, R/o. Suryachandraraopeta, Dwaraka Tirumala Mandal, Post: R.Pangidigudam, Eluru District-534 425, have Changed My Name to SARNALA VENKATESWARA RAO.
NT-43808

★I, GUNTUPALLI RAMAKRISHNA CHOWDARY, S/o. Guntupalli Madhava Rao, R/o. F.No. 1701, 14LH, Lanco Hills, Manikonda, Hyd-500 089 had Changed My Name to GUNTUPALLI RAMAKRISHNA.
NT-10579

CHANGE OF NAME

★I, IVATURI VENKATA SURYA KISHORI (Old Name) (SSC Marks List), Residing at P.No. 193, St.No. 3, Ph 2 RNS Colony, Medchal-500 092, hereby declare that I have Changed My Name as IVATURI KISHORI (New Name) (Aadhar Card), W/o. Eluripati Sesha Sai U